# రైతు రాజ్యం కావాలా.. రాబంధుల రాజ్యం కావాలా!

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



అయినాపూర్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

దోమ,నవంబర్ 21: రైతు సంక్షేమం తెచ్చిన బీఆర్ఎస్ కావాలా, కాంగ్రెస్ రాబంధుల రాజ్యం కావాలో ఆలోచించి ఓటువేయాలని పరిగి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కిష్టాపూర్, పలుగు తండా, బుద్లా పూర్, పాలేపల్లి, అయినాపూర్, లింగనపల్లి, దోమ, తిమ్మాయిపల్లి, పోతిరెడ్డి పల్లి, రాకొండ తదితర గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున కొత్త పథకాలు తీసుకు వచ్చిన సీఎం కేసీఆర్ కావాలో రాబంధుల కాంగ్రెస్ రాజ్యం కావాలో తేల్చుకొని ఓటుతో బుద్ధి చెప్పాలని సూచించారు. యాభై యేండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఆనాడు రైతుల కష్టాలు గుర్తుకురాలేదు, పేదల సంక్షేమాలు గుర్తుకు రాలేదన్నారు. కానీ ఇప్పుడు ఎన్నికల్లో మాకే ఓట్లు వేయండని నయా వంచనతో వస్తున్న నాయకుల మాటలు నమ్మవద్దన్నారు.అభివృద్ధి, సంక్షేమాలను గుర్తించి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను మూడో సారి గెలిపించే బాధ్యత మీ చేతుల్లో ఉందన్నారు. ఆయా కార్యక్రమాల్లో దోమ జడ్పీటీసీ నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ మల్లేశం, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ లక్ష్మయ్య ముది రాజ్, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి, కోఆప్షన్ ఖాజాపాషా, పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, గ్రామాల అధ్యక్షులు, యువ నాయ కులు మధుసూదన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మచ్చెందర్‌రెడ్డి, రాఘువేందర్‌రెడ్డి, తిరుపత య్యసాగర్, మైనారిటీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



కిష్టాపూర్ ర్యాలీగా తరలి వస్తున్న కార్యకర్తలు, నాయకులు

## చండీయాగం చేసిన ఎమ్మెల్యే



పరిగి, నవంబర్ 21: పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి-ప్రతిమా రెడ్డి దంపతులు చండీ యాగం నిర్వహిం చారు. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

## ఓటర్ స్లిప్పులు పంపిణీ



తిర్మలాపూర్‌లో గ్రామస్తులకు ఓటర్ స్లిప్పులు అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్

కులకచర్ల, నవంబర్ 21 : మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి మైనార్టీ నాయకులు



పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 21 : పరిగి పట్టణంతోపాటు ఎర్రగడ్డపల్లికి చెందిన మైనారిటీ నాయకులు పెద్ద ఎత్తున పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొప్పుల అనిల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మీ పటేల్, మున్వర్, ముస్తఫా, ముత్తు, అబ్దుల్ కరీం, ఎం.డి.యూసుఫ్, ఖలీల్‌లతోపాటు ఎర్రగడ్డపల్లికి చెందిన మైనార్టీలు వంద మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, జెడ్పీ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మీర్ మహమూద్‌అలీ, బీఆర్ఎస్ నాయకులు మౌలానా, అబ్దుల్ బషీర్, సమద్ పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

బొంరాస్‌పేట, నవంబర్ 21: బొంరాస్‌పేట మండలంలోని నాం దార్‌పూర్, చౌదర్‌పల్లి, దుద్యాల మండలం గౌరారం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే పట్నం నరేం దర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చౌదర్‌పల్లిలో మాజీ వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి, సర్పంచ్ వెంకటమ్మ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గౌరారంలో దుద్యాల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు చాంద్ పాషా ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.



చౌదర్‌పల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

**Format C-1**
**(for Candidate to publish in Newspapers, TV)**
**Declaration about criminal cases**

(As per the judgment dated 25 th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **PATNAM NARENDER REDDY H.No:1-24, MIRJAPUR VILLAGE, KOSGI MANDAL NARAYANPET DISTRICT-509339.**

Name of political party: **BHARAT RASHTRA SAMITHI**

Name of Election: **GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**

*Name of Constituency: **72-KODANGAL**

I **PATNAM NARENDER REDDY** (name of candidate) a candidate for the abvoementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | CC No: 97/2023, Hon'ble Judical Magis-trate of First Class at Kosgi | FIR No. 194/2018, PS Kosgi, Kosgi Mandal, Narayanpet District, the then Mahaboobnagar District | -PENDING- | Sec.188,171(e), 171(h) of IPC and Secion 77 of RP Act 1951 Alleged offence relating to storing of cash during TSLA elections 2018 in relative's farm house |
| 2. | -NA- | FIR No: 147/2023 PS Maddur, Maddur Mandal, Narayanpet District | -PENDING- | Sec.448,323,504, 506 r/w 34 of IPC Alleged offence of trespassing and assulating |

(B)Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| -NA- | -NA- | -NA- | -NA- |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the electionconcerned in place of name of constituency.

**Sd/- Signature of Candidate**
**PATNAM NARENDER REDDY**